17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు, పల్నాడు

ఆదివారం 22 అక్టోబరు 2023 8 పేజీలు



# అమరవీరుల త్యాగాలు మరువలేం

**పోలీసుల త్యాగాలను కొనియాడిన జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి**
**పోలీసుల త్యాగనిరతికి నివాళులర్పించిన అధికారులు**

**విధి నిర్వహణలో అశువులుబాసిన పోలీసు అమరుల సేవలు** ఎప్పటికి మరువలేనిది, పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా కోర్టు రోడ్డులోని పోలీసు అమరవీరుల స్మారక స్తూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , శాసన మండలి సభ్యులు కే. ఎస్. లక్ష్మణ రావు, అడిషనల్ ఎస్పీ సుప్రజ , అసిస్టెంట్ ఎస్పీ నచికేట్ సెల్కి పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది అక్టోబర్ 21 వ తేదీన పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని జరుపుకుంటున్నామన్నారు. జిల్లాలో గత ఏడాది పది మంది

మిగతా 2లో



నేటి దినపత్రిక సూర్య 17వ వార్షికోత్సవం సందర్భంగా గుంటూరు సూర్య కార్యాలయంలో శనివారం కేక్ కట్ సూర్య యాజమాన్యం, సిబ్బంది...



చంద్రబాబు అంటే సంక్షేమం, సంతోషం.. ..3లో



ప్రజలందరికీ జగనన్న ఆరోగ్య సురక్ష ..3లో

## ప్రజా సంక్షేమం కోసమే చంద్రబాబు పోరాటం

- నారా లోకేశ్ భావోద్వేగం
- రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్
- మా అమ్మను బెదిరిస్తున్నారు
- అభివృద్ధిపై ప్రశ్నించడం చంద్రబాబు చేసిన నేరమా?



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడిన ప్రజా నాయకుడు తెదేపా అధినేత చంద్రబాబు అని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ భావోద్వేగానికి గురయ్యారు. శనివారం మంగళగిరిలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లోకేశ్ ప్రసంగం గద్గద స్వరంతో సాగింది. ప్రజల కోసం పోరాడిన నాయకుడు చంద్రబాబు అంటూ సమావేశ వేదికపైనే కన్నీరు పెట్టుకున్నారు. తెలుగుదేశం-జనసేన పోరాడకుంటే రాష్ట్రాన్ని జగన్ ముక్కలు చేసి అమ్మేసేవాడని మండిపడ్డారు. తెలుగుదేశం-జనసేన కలిస్తే 160 స్థానాలు ఖాయమని స్పష్టం చేశారు. ఏ తప్పు చేయకున్నా చంద్రబాబును జైల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో

# భూముల రీ సర్వేలో నత్తెనయం...!

- భూముల రీ సర్వేలో జాప్యం
- ఆసక్తి చూపని రైతులు.
- 75 గ్రామాల్లో సర్వే పూర్తి
- రోవర్ సర్వేలో ప్రతి ఎకరాకు 5 సెంట్లు తరుగుదల
- రెండో విడతలో గ్రామ కంఠాలకూ సర్వే

**ఉమ్మడి గుంటూరు జిల్లాలో భూముల రీ సర్వే నత్తనడకలా సాగుతోంది సాగుతోంది. ఇప్పటివరకు కేవలం 75నుంచి 80 గ్రామాల్లో మాత్రమే భూముల సర్వే జరిగింది చెబుతున్నారు. అనేకచోట్ల రైతుల నుంచి ఆశించిన స్థాయిలో సానుకూలత రావటం లేదు. రీ సర్వే కి సంబంధించి ల్యాండ్ మ్యాప్లను కూడా కొంతమంది రైతులు తీసుకోవటం లేదంటున్నారు. భూముల్లో పూర్వీకుల ఆస్తి వివరాలు, వివరాలకు సంబంధించి సక్రమమైన అంశాలను రైతులు తెలియజేయడం లేదని సర్వే అధికారులు చెబుతున్నారు. డ్రోన్ పద్ధతిలో జరుగుతున్న ఈ సర్వే భవిష్యత్తులో రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది. గ్రామ కంఠం భూములను కూడా సర్వే చేస్తున్నారు. సర్వే కి రైతులు సేకరించాలని అధికారులు కోరుతున్నారు.,........**




**గుంటూరు జిల్లా, నేటి దిన పత్రిక సూర్య బ్యూరో:** జిల్లాలో భూముల రీసర్వే పక్రియ నత్త నడకన సాగుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 57 మండలాలు, 1100 గ్రామాల్లో దాదాపు 24 లక్షల ఎకరాల పట్టా, ప్రభుత్వ భూములున్నాయి. ఏడాదిన్నర క్రితం జగనన్న భూహక్కు – భూరక్ష అనే పథకం పేరుతో దేశంలోనే మొదటసారి జరుగుతున్న ఈ సర్వేకు రైతుల నుంచి ఆశించిన స్థాయి లో ఆదరణ లభించడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలు సుమారు 75 గ్రామాల్లో ఇప్పటికే రీసర్వే పక్రియ పూర్తి అయ్యిందని చెబుతున్నారు. కొంతమంది రైతులకు నోటీసులు ఇచ్చారు. అయితే రీసర్వేకు సంబంధించి ల్యాండ్ ప్లాన్(ఎల్పీ) మ్యాపులను తీసుకునే విషయంలో రైతులు ముందకు రాకపోవడంతో తహశీల్దార్ల వద్దనే ఉన్నట్లు అధికారులు చెబుతుండడం గమనార్హం. రైతులు పలువురు సర్వేపై ఆసక్తి చూపటం లేదు. డ్రోన్ ప్లేతో ప్రారంభమై శాటిలైట్ నుంచి బేస్‌స్టేషన్ల సాయంతో రోవర్ కనెక్షన్‌తో జరిగే ఈ సర్వేపై రైతులు ఆసక్తి చూపడంలేదు. ఇన్నాళ్లు ఉన్న భూ హద్దులతో కాలం వెల్లబుచ్చిన రైతన్నలకు రోవర్ పద్ధతిలో భూముల హద్దులు నిర్ణయించడం మింగుడు పడడం లేదు. ఈ విధానంలో ఉన్న భూమిలో ప్రతి ఎకరాకు 5 సెంట్ల వరకు భూమి తగ్గవచ్చు, పెరగవచ్చనే విధంగా అధికారులు చెబుతుండడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. అయితే రీసర్వేలో తరుగుదలే కానీ భూమి పెరుగుదల జరగడం లేదనే వాదన రైతుల్లో ఉంది. దీంతో రీసర్వే అధికారులు నోటిసులిచ్చినా కూడా రీసర్వే సమయంలో అక్కడకు వచ్చేందుకు రైతులు ససేమీరా అంటున్నారు.

**రైతులు సహకరించడం లేదని అధికారులు చెబుతున్నారు...** భూముల రీసర్వేకు ఆశించిన స్థాయిలో రైతులు సహకరించడం లేదని... దీంతో సర్వే సక్రమంగా నిర్వహించలేకపోతున్నామని రెవెన్యూ, సర్వేశాఖల సిబ్బంది వాపోతున్నారు. స్వాతంత్ర్యం రాక మునుపు బ్రిటీష్ హయాంలో 1905లో దేశ వ్యాప్తంగా భూముల సర్వే జరిగింది. నాడు నాటిన హద్దులు తెలిపే సర్వే రాళ్లు నేడు కనపడడం కష్టతరమైంది. ప్రధానంగా భూ సమస్యలు రాష్ట్రంలో అధికమై కోర్టుల్లో వేలాది కేసులు నేటికి పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులను అధిగమించేందుకు రైతుకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రీసర్వేకు శ్రీకారం చుట్టింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత ఏడాదిన్నర కాలంగా ఈ పక్రియ శరవేగంగా జరిగేందుకు రాష్ట్ర అధికారులు మొదలు జిల్లా కలెక్టర్, జేసీలు, రెవెన్యూ డివిజనల్ అధికారులు సర్వే యంత్రాంగంతో తీవ్ర కసరత్తు చేస్తున్నారు. వారం వారం సమీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే రైతుల సహకరించేంతవరకు ఈ రీసర్వేకు ఫలితాలు రావడం గగనమే. అనాధిగా ధనబలం ఉన్న భూస్వాములు, భూబకాసురులు, అధికారుల అండతో ప్రభుత్వ భూములను అడ్డగోలుగా పేద, దళిత వర్గాల నుంచి దక్కించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకొని దర్జాగా అనుభవిస్తున్నారు. రీ సర్వేతో వారి గుట్టు రట్టు కానుంది. ఆ భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందనే అనే అనుమానాలు బలంగా ఉండడంతో సర్వేకు ససేమిరా అంటున్నట్లు తెలుస్తోంది.

**డ్రోన్ ప్లే ద్వారా సర్వే**

ఈప్రక్రియ ద్వారా గ్రామాలకు సంబంధించిన బావులు, గట్లు, సర్వే నెంబర్లు, చెట్లు, ఖాళీ స్థలాల చిత్రాలు చిత్రీకరిస్తాయి. ఆ మ్యాపుల ఆధారంగా పల్నాడు జిల్లాలో నరసరావుపేట, గురజాల, 3 బేస్ స్టేషన్ల ఆధారంగా శాటిలైట్ పద్ధతిలో రీసర్వే జరగనుంది. అయితే ఈ సర్వేలో వాతావరణం అనుకూలించక పోతే అక్షాంశాలు, రేఖాంశాలల్లో వ్యత్యాసాల వల్ల కచ్చితమైన సర్వే నివేదికలు రావనే వాదన ఆశాఖలో ఉంది. అయి తే శాటిలైట్ పద్ధతిలో రోవర్‌తో జరిగే సర్వేలో సర్వే నెంబర్ల ఆధారంగా కచ్చితమైన సమాచారం వస్తోందని వాదన కూడా లేకపోలేదు.

**మ్యాపులను అందుకోని రైతులు..** జిల్లాలో శరవేగంగా జరగుతున్న రీసర్వే దాదాపు 50 గ్రామాల్లో పూర్తి అయ్యింది. కొంతమంది రైతులకు నోటిపికేషన్ కూడా ఇచ్చారు. అయితే ఆమ్యాపులను రైతులకు అందించే విషయంలో తహసీల్దార్లు అడుగు ముందుకు వేయలేదు. గ్రామసభలు పెట్టి, మ్యాపుల వివరాలను భూముల యజమానులకు అందించి బహిరంగంగా ప్రకటించాల్సి ఉంది. అపుడు రైతులు ఏవ్కైనా అభ్యంతరాలు చెబితే... వాటిని పరిగణలోకి తీసుకొని సర్వే రికార్డులు సిద్ధం చేయాల్సి ఉంటుంది. కానీ అలాంటి ప్రక్రియ ఇంకా జిల్లాలో ప్రారంభం కాలేదనే చెప్పవచ్చు మొబైల్ టీం రంగంలోకి దిగింది. ఈ టీం సర్వేలో కీలక పాత్ర పోషించనుంది. రైతులు రీ సర్వే సమయంలో ఆనాటి సర్వేకు సంబంధించిన హద్దులు తెలిపే రాళ్ల వ్యత్యాసాలు, తల్లిదండ్రులు మరణిస్తే వారి వారసుల వివరాలు, రిజిస్ట్రేసన్లు, ఆన్ లైన్‌లో లేకపోవడం తదితర అభ్యంతరాలు తెలుసుకునేందుకు డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు, ఆర్ఐలతో కూడిన మొబైల్ బృందాన్ని రంగంలోకి దించారు. అయితే కోర్టు కేసులుంటే వాటి తీర్పు వచ్చాకే రీసర్వే రిపోర్టును మార్పులు, చేర్పులతో రికార్డుల్లో ఎక్కించనున్నారు.

**గ్రామకంఠాలకు రీసర్వే...?..** గ్రామ కంఠాలకు సంబంధించిన భూములకు కూడా రీసర్వే పక్రియ ప్రారంభం కానుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తూర్పుగోదావరి జిల్లాలోని వేలూరులో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రక్రియను ప్రారంభించారు. ఇక్కడ విజయవంతమైతే అన్ని జిల్లాల్లో మన్సిపాలిటీల పరిధిలో, పంచాయతీలలో సర్వే పక్రియను ఆయా బృందాలు చేట్టనున్నాయి. గతంలో గుర్తించిన గ్రామ కంఠాలు కాకుండా... ఇప్పుడు పది ఇళ్లు పైబడి నివాస యోగ్యమైన ప్రాంతా ల్లో నిర్మాణాలు జరిగి ఉంటే.. వాటన్నింటిని కూడా గ్రామకంఠాలుగా గుర్తించి సర్వే చేయనున్నారు. రీ సర్వేతో మంచి ఫలితాలు వస్తాయని అధికారులు చెబుతున్నారు. శాటిలైట్ విధానంలో రోవర్లతో జరిగే రీసర్వే భవిష్యత్తులో మంచి ఫలితాలు ఇవ్వనుంది. రైతుల భూములకు రక్షణ ఉంటుంది. రైతులు అపోహాల్లో ఉన్నారు. ఈ అపోహలను తొలగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలను మరువలేం

**మొదటిపేజి తరువాయి**

పోలీసులు తమ విధులు నిర్వహిస్తూ అమరులైనారని వారి త్యాగనిరతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుకుంటున్నానన్నారు. వారి కుటుంబ సభ్యులకు జిల్లా యంత్రాంగం ద్వారా అవసరమైన సహాయాన్ని అందించడంలో ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. నేటి కాలంలో పోలీసు ఉద్యోగం కష్టతరంగా వుందని , సంఘ వ్యతిరేక శక్తులను ఎదుర్కొంటూ శాంతి భద్రతల పరిరక్షణే తమ బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. నేటి తరంలో పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేని పరిస్థితి వుందన్నారు. పోలీసులు శాంతి భద్రతలు నెలకొల్పేందుకు రోజుకు 24 గంటలు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఉద్యోగ బాధ్యతల నిర్వహణకే మొదటి ప్రాధాన్యత ఇస్తూ తమ కుటుంబానికి తదుపరి ప్రాధాన్యత ఇచ్చి శాంతి భద్రతల పరిరక్షణకు అంకితమవుతున్నారన్నారు. పోలీసు ఉద్యోగం గర్వంగా భావించి వేలామంది యువకులు ఉత్సాహంగా పోలీసు సర్వీసుకు వస్తున్నారన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని అమరులైన పోలీసులకు నివాళు లు అర్పిస్తున్నానని , వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానన్నారు. అడిషనల్ ఎస్పీ సుప్రజ మాట్లాడుతూ 1959 వ సంవత్సరంలో భారత సరిహద్దులో దురాక్రమణకు పాల్పడుతున్న చైనా సైనికులతో మన దేశ బిఎస్ఎఫ్ జవానులు పోరాడిన సంఘటనలో పది మంది బిఎస్ఎఫ్ జవానులు అమరులైనారని , వారి త్యాగాలను స్మరిస్తూ అప్పటి నుండి ప్రతి ఏడాది అక్టోబర్ 21 వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. దేశ సరిహద్దుల్లో , దేశ అంతర్గతంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మరణించిన వారి త్యాగాలను గుర్తు




చేసుకుంటూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. తీవ్రవాదులు , మతవాదులు , వేర్పాటువాదులతో పోరాడి పోలీసులు అమరులు అవుతున్నారని తెలిపారు. పోలీసుల అమరవీరులకు ఘన నివాళి అర్పిస్తున్నానన్నారు. సభా కార్యక్రమం అనంతరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. తదుపరి మరణించిన పోలీసు వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి జ్ఞాపికలు అందించారు. అనంతరం పోలీసు అమరవీరుల స్మారక స్తూపం వద్ద పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. పోలీసు త్యాగమూర్తులను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , శాసన మండలి సభ్యులు కే. ఎస్. లక్ష్మణ రావు, అడిషనల్ ఎస్పీ సుప్రజ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు చంద్ర శేఖర రావు, ప్రకాష్ బాబు , బాలసుందర రావు, మహబూబ్ బాషా , విజయ శేఖర్ , సీఐ బాలసుబ్రమణ్యం , హైమారావు, సుబ్బారావు, శ్రీనివాస రావు, అన్వర్ బాషా, కోటేశ్వర రావు, అక్కేశ్వర్ రావు , పోలీసు సిబ్బంది , అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వినూత్న నిరసనలో పాల్గొన్న ప్రత్తిపాటి



**నాదెండ్ల, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తన 40 ఏళ్ల రాజకీయ జీవితాన్ని రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం అంకితం చేసిన చంద్రబాబు ఈ నేడు నిర్భంధంలో ఉండడంపై ప్రతి కుటుంబం ఆవేదన చెందుతోందని, మాజీమంత్రి ప్రతిపాటి పుల్లారావు అన్నారు. నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో పుల్లారావు మాట్లాడుతూ చంద్రబాబు రాకకోసం రాష్ట్ర ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తో ఉన్నారని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా అంతటా దసరా ఉత్సవాలు చేసుకుంటారు. అదేస్ఫూర్తితో చంద్రబాబు కూడా త్వరలో ఈ అక్రమ కేసులు, నిర్భంధాలను గెలిచి బయటకు రావాలని, ఆ రోజే రాష్ట్రానికి అసలైన దసరా వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. నాదెండ్ల మండలం గణపవరంలో శ్రీపతి అనే తెలుగుదేశం కార్యకర్త చంద్రబాబుపై ప్రత్యేక అభిమానం చాటుకుంటూ చేపట్టిన వినూత్న నిరసనలో ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంట్లో శుభకార్యం జరుగుతున్నప్పుడు ఇంటికి పెద్దదిక్కు లేకపోతే ఎంత బాధగా ఉంటుందో ఇవాళ ఏపీకే పెద్ద అయిన చంద్రబాబు ఈ పరిస్థితిలో ఉండటం కూడా అంతే బాధగా ఉందంటూ అరెస్టుపై వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళితే శనివారం గణపవరంలో కాట్రూ శ్రీపతి మనవరాలు శివజోషిత ఓణీల మహోత్సవం జరిగింది. జోషిత కుటుంబ సభ్యులు, తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి చంద్రబాబుకు మద్దతుగా ప్లకార్డులు పట్టుకుని సంఘీభావం తెలిపారు. బాబు కోసం మేము సైతం అంటూ పెద్దఎత్తున నినదించారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ చంద్రబాబు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని ఆయనకు సంఘీభావంగా వినూత్నంగా నిరసన తెలిపినట్లు వెల్లడించారు.

## ప్రజా సంక్షేమం కోసమే చంద్రబాబు పోరాటం

**మొదటిపేజి తరువాయి**

డబ్బే సంపాదించాలని చంద్రబాబు భావిస్తే రాజకీయాలు అవసరం లేదన్నారు.

**జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారు..** “2019లో ఒక్క ఛాన్స్ అంటే జగన్‌ను గెలిపించారు. నియంత మాదిరిగా జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల్లోకి తోసేశారు. సైకో జగన్ మొదటి నిర్ణయం.. ప్రజల కోసం కట్టిన ప్రజావేదిక కూల్చడం. దళితులు, బీసీలు, మైనారిటీలు, అనేకమంది తెదేపా నాయకులపై వేల కేసులు పెట్టించారు. రాష్ట్రానికి చంద్రబాబు అనేక పరిశ్రమలు తీసుకొచ్చారు. వేలమంది నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి కల్పించారు. పరిశ్రమలు తీసుకొచ్చి, ఉద్యోగాలు కల్పించినందుకు చంద్రబాబును జైలుకు పంపించారా? అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినందుకు చంద్రబాబును బంధించారా? జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయడం ఆయన చేసిన నేరమా? సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేశారని ప్రశ్నించడం చంద్రబాబు తప్పా? ఇతర రాష్ట్రాల రాజధానులకు దీటుగా మన రాజధాని ఉండాలని అహర్నిశలు కష్టపడినందుకు చంద్రబాబును బంధించారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరడం తప్పా? ఇసుక దోపిడీ, కల్తీ మద్యంపై మాట్లాడడం.. కరెంటు, ఆర్టీసీ ఛార్జీలు, పన్నులు తగ్గించాలని అడగడమే ఆయన చేసిన నేరమా? కుటుంబం గురించి ఒక్క క్షణం కూడా పట్టించుకోకుండా అహర్నిశలు ప్రజల గురించే చంద్రబాబు ఆలోచించారు. పేదవాళ్లు శాశ్వతంగా పేదరికం నుంచి బయటకు రావాలని కష్టపడ్డారు.

**మా అమ్మను బెదిరిస్తున్నారు..** ఏనాడైనా మా అమ్మ బయటకొచ్చారా? చివరకు మా తల్లిపైనా కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. ఏనాడు ప్రభుత్వ కార్యక్రమాలకు మా అమ్మ రాలేదు. అసెంబ్లీ సాక్షిగా ఈ సైకో జగన్, ఆయన సైన్యం ఆమెను అవమానించారు. సేవా కార్యక్రమాలు తప్ప రాజకీయాలు నా తల్లికి తెలియదు. గవర్నర్‌ను కలిసేందుకు కూడా వెళ్లలేదు. చంద్రబాబుకు పంపించే భోజనంలో విషం కలుపుతారని మాపై ఆరోపణలు చేస్తున్నారు. భోజనాల్లో విషం కలపడం, కోడికత్తి డ్రామాలు మా డీఎన్ఏలోనే లేవు. చంద్రబాబు ఇచ్చిన పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదాం” అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

# చంద్రబాబు అంటే సంక్షేమం, సంతోషం..

## జగన్ అంటే విద్వేషం, విద్రోహం బాబుతో నేను కార్యక్రమంలో ప్రత్తిపాటి





**ఎడ్లపాడు ,మేజర్ న్యూస్:** చంద్రబాబు అంటే సంక్షేమం, సంతోషమని.. జగన్ అంటే విద్వేషం, విద్రోహమని, మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు ఎడ్లపాడు మండలం ఉప్పరపాలెం గ్రామంలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో అందరికీ పూర్తిస్థాయిలో అర్థం అవుతోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో పండగలు, పర్వదినాల్లో అందరికీ చంద్రన్న కానుకలు అందితే, జగన్ పాలనలో కన్నీళ్లు పెట్టని వర్గం ఎవరో చెప్పాలనే పరిస్థితులు నెలకొన్నాయని ధ్వజమెత్తారు. శనివారం యడ్లపాడు మండలం ఉప్పరపాలెంలో శనివారం నిర్వహించిన 'బాబుతో నేను' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ.. రాష్ట్రంలో జగన్ చేస్తున్న కుట్ర, కుతంత్రాల పాలనను వివరించారు. చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని, జైలు నుంచి త్వరగా విడుదల కావాలని ఆకాంక్షిస్తూ ఆయన దుర్గామాతకు పూజలు చేశారు. అనంతరం గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ప్రజావేదిక-రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. ఇష్టానుసారం 144 సెక్షన్ ఉపయోగిస్తూ రాష్ట్రాన్ని ఓపెన్ జైలుగా మార్చిన ఘనత ఈ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. చంద్రబాబు అరెస్టు తర్వాత ఒక హింసాత్మక ఘటన జరగకపోయినా తెలుగుదేశం పార్టీ నాయకులు, మద్దతుదాలను నిర్బంధించడం, కేసులు పెట్టి వేధించడం, అక్రమ అరెస్టులు ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. మాట్లాడితే 30 పోలీసు యాక్ట్, 144 సెక్షన్ అంటూ ప్రజల హక్కుల్ని హరిస్తున్నారని, అధికార పార్టీ, వారి కార్యక్రమాలకు మాత్రం ఇవేం వర్తించవా అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరిముల్లా , కందిమళ్ల రఘురామారావు, యడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబు, క్లస్టర్స్ ఇంచార్జ్ మద్దూరి శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం విజ్ఞప్తి




**నాదెండ్ల, మేజర్ న్యూస్:** చిలకలూరిపేట నియోజకవర్గంలో వర్షాలు లేక అనావృష్టి కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పల్నాడు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం చిలకలూరిపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలు సరైన వర్షాలు లేని కారణంగా పంటలు రైతులు నష్టపోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంటలపై ప్రత్యేక సర్వే నిర్వహించి రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అంతేకాకుండా వర్షాలు లేనప్పుడు పంటలు పండేందుకు అవసరమైన నీటిని వివిధ మార్గాల ద్వారా అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. వాస్తవంగా పల్నాడు ప్రాంతంలో మరి ముఖ్యంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రతి, మిరప పంటలను సాగు చేసిన రైతులు పూర్తిస్థాయిలో నష్టపోవడం జరిగిందన్నారు. రైతులు పంటలు నష్టపోవటం వల్ల జరిగే పరిణామాలు అన్ని రంగాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. కాబట్టి జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టే విధంగా పంట నష్టాన్ని అంచనా వేసి రైతులు అప్పులు పాలు కాకుండా వారికి ఆర్థిక తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ సిపిఐ కార్యదర్శి పేలూరి రామారావు, చిలకలూరిపేట నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చంద్ర కొండలరావు, సిపిఐ నాయకులుబొంతా భగత్ సింగ్ తదితరులున్నారు.

# చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటికి వస్తారు: జూలకంటి బ్రహ్మారెడ్డి



**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం బ్రహ్మారెడ్డి విడుదల చేసిన ప్రెస్ నోట్ లో మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు త్రాగునీరు సమస్యను వదిలేసి ప్రతిపక్షాలే లక్ష్యంగా కక్షపూరిత కేసులు పెట్టడం పైనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు పైన ప్రతిపక్ష నాయకుడిగా ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చూపించిన శ్రద్ధ నీటినిలువలపై నదులపై పెట్టి ఉంటే కనీసం రైతులకు ప్రజలకు సాగు తాగునీరు అంది ఉండేదని అన్నారు. రాష్ట్రంలోని మంత్రులకు తమ శాఖలపై కనీస అవగాహనే లేదని విమర్శించారు. వ్యక్తిగత ఆరోపణలు దూషణలకే మంత్రులు పరిమితమయ్యారన్నారు. అన్నదాతలకు అండగా ప్రజల పక్షాన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తున్న ప్రతిపక్షాలను పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నెక్కుతున్న ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుంటున్న అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని, అలా కాదని పాలకుల మాటలు వింటే వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఎన్నికల సమయంలో ఓటు రూపంలో తగిన గుణపాఠం చెప్తారని, ఇప్పటికైనా పాలకులు అధికారులు ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలని బ్రహ్మారెడ్డి అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్....



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** ఎడ్లపాడుమండలంలోని లింగారావుపాలెం కు చెందిన నంబూరి విశ్వేశ్వర్లుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఒకలక్షా ఇరవై వేలరూపాయలు చెక్కు ను శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ శనివారం విశ్వేశ్వర్లుకు అందించారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విద్య వైద్యానికి మునుపెన్నడూ ఎవరూ చేయని అభివృద్ధి పనులను జగన్ ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసి చూపిస్తుందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మళ్లీ జగన్ ప్రభుత్వమే గద్దెనెక్కుతుందని మర్రి జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మర్రితో పాటు నంబూరి శివరామకృష్ణ ,మండెపూడి శ్రీనివాసరావు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## ప్రజలందరికీ జగనన్న ఆరోగ్య సురక్ష



**విజయపురిసౌత్, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష ఈరోజు మాచర్ల నియోజకవర్గం లోని మాచర్ల మండలంలోని కొత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో కొత్తూరు, గ్రామంలో మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరైన మాచర్ల మండల పరిషత్ అధ్యక్షులు బూడిద మంగమ్మగారి తనయుడు బూడిద శ్రీనివాసరావు ,ఈ కార్యక్రమనికి వచ్చిన ప్రతి పేద ప్రజలకు అన్ని వైద్య సేవలు అందించాలని వైద్యా సిబ్బందికి ఆదేశాలు జారీచేసి గర్భిణీ స్త్రీలకు హెల్త్ కిట్లు అందజేశారు. కంటికి సంబంధించిన సమస్యలను కంటి వైద్య నిపుణులు చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ సరోజిని దేవి ,జెడ్పీటీసీ మల్లుస్వామి ,ఈ.వో.పి.ఆర్డి కోటేశ్వరరావు ,సర్పంచ్ అచ్చిరెడ్డి,మద్దిగపు వెంకట్రామిరెడ్డి,కంభంపాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ప్రదీప్ ,తాళ్లపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు వెస్లీ,శివాలి లా,ప్రత్యేక వైద్య ఆరోగ్య నిపుణులు,ఎం.పి.టి.సి మంగ్య భాయ్,ఏకోనంపేట సర్పంచ్ రమవత్ సుఖ్య నాయక్,ఎం.పి.టి.సి కెల నాయక్, పంచాయతీ కార్యదర్శి షర్మిల,ఏకోనంపేట పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు గా,సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## సుబ్బారావు మృతికి ప్రత్తిపాటి సంతాపం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తూర్పు దళితవాడకు చెందిన తెలుగుదేశం పార్టీ 12వ వార్డు అధ్యక్షులు వడ్డాని సుబ్బారావు శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అక్కడకు వెళ్లి సుబ్బారావు పార్థివ దేహాన్నీ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. 12వ వార్డులో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి వడ్డాని కుటుంబాల వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సుబ్బారావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. స్థానిక పార్టీ నాయకులు చినయ్య, దార్ల రాజేష్, అందెల సవురి తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## దేగల సంజీవరావు మృతికి జనసేన బాలాజీ నివాళులు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి దేగల లక్ష్మణ్ తండ్రి దేగల సంజీవరావు పెద్దకర్మ కార్యక్రమం లో జనసేన పార్టీ స్థానిక నాయకులు పెంటేల బాలాజీ పాల్గొని శనివారం నివాళులు అర్పించారు. సంజీవరావు స్వగ్రామం 113 తాళ్లూరులో శనివారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా నాయకురాలు పాకానాటి రమాదేవి, జిల్లా సంయుక్త కార్యదర్శి జ్ఞాన మరియ జ్యోతి. జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లిక. పిరంగిపురం మండల ఉపాధ్యక్షురాలు అనురాధ. చిలకలూరిపేట పట్టణ నాయకులు అచ్చుకోలా అరుణ్ కుమార్, యడ్లపాడు మండల ఉపాధ్యక్షు లు మల్ల కోటి, ప్రధాన కార్యదర్శి బొందలపాటి సుబ్బారావు, స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చేది మూరెడు..!మెనూ బారెడు.!!

- ఏం కొంటాం... ఏం పెడతాం
- అంగన్వాడీల అవస్థలు
- మండిపోతున్న ధరలు
- పెండింగ్ బిల్లులతో ఇబ్బందులు

**మెనూ చూస్తే బారెడు.. కేటాయింపులు చూస్తే జానెడు.. ఏం పెడతారు.. ఎలా పెడతారు.. కనీస ఆలోచన లేదు.. ఇక చిన్నారికి నెలకూ కూరగాయలు, పోపులకు కేవలం ఇచ్చేది రూ.45.. అదే గర్భిణీకి అయితే రూ. 112.50.. ఒక పక్క బయట మార్కెట్‌లో ధరలు మండిపోతున్నాయి... కేజీ కూరగాయలు కొనడమే గగనం.. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. వండి పెట్టలేమని చెబుతున్నారు. .......**

**(గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో):** ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజన ప?థకం మళ్లీ ప్రారంభమైంది. పూర్వ ప్రా?థమిక పాఠశాలల విద్యార్థులతో పాటు గర్భిణులు, బాలింతలకు కూడా పోషక విలువలు కలిగిన ఆహారం అం దించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గతంలోనే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికి కరోనా మహమ్మారి కారణంగా దాదాపు రెండేళ్లుగా లబ్ధిదారులకు డ్రై రేషన్ అందించారు. గతకొద్ది నెలలుగా చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం వండిపెడుతున్నారు. అయితే గర్భిణులు, బాలింతలకు మధ్యాహ్న భోజనం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే వండి వడ్డించాలని ప్రభుత్వం తాజాగా ఆదేశాలివ్వడంతో పాటు మెనూ కూడా నిర్ణయించింది. అనే అంగన్వాడి కేంద్రాల్లో వండి పెట్టే భోజనం తినేందుకు గర్భిణులు తల్లులు ముందుకు రావడం లేదని తెలిసింది, మెనూ ప్రకారం ఒక్కో కేంద్రంలో రోజుకు కనీసం 30 మందికైనా ఆయాలు మధ్యాహ్న భోజనం తయారు చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు కోడిగుడ్లు ఉడికించడం కూడా ఆయాల బాధ్యతే. అయితే ఒక్క ఆయాతో ఈ పనులు నిత్యం ఏ విధంగా సాగుతాయన్న ప్రశ్న తలెత్తుతోంది.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలను ఏర్పాటు చేశారు. అయితే అంగన్ వాడీ కేంద్రాల్లో ఒక్క ఆయా మాత్రమే చిన్నారులను వారి ఇంటి నుంచి తీసుకొచ్చి తిరిగి ఇంటికి పంపడం, భోజనం అనంతరం చిన్నారుల చేతులు శుభ్రపర్చడం వంటి పనులు నిర్వర్తించాల్సి ఉంటుంది. దీంతో పాటు మధ్యాహ్న భోజనం తయారు చేసిన వంట పాత్రలను తిరిగి శుభ్రపర్చడం వంటి అదనపు పనులు ఆయా లకు భారంగా కానున్నాయి. దీంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మేం చేయాలని చెబుతున్నారు.

**ముందు పెట్టుబడి పెట్టాల్సిందే...**

మధ్యాహ్న భోజనానికి అవసరమైన బియ్యం, కందిపప్పు, నూనె,కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేస్తోం ది. అయితే కూరగాయలు,పోపులు, గ్యాస్‌ను అంగన్‌వాడీలు ముందుగా పెట్టుబడి పెట్టి కొనుగోలు చేయాల్సిందే. నెలంతా ఖర్చు చేసి మాసానంతరం బిల్లులు సమర్పిస్తే ప్రీ స్కూల్ పిల్లలు ఒక్కొక్కరికి రోజుకు కూరగాయలకు రూ.1.25 పైసలు, పోపులకు 25 పైసలు, గర్భిణులు, బాలింతలకు కూరగాయలకు రూ.3, పోపులకు 75 పైసలు వంతున ప్రభుత్వం చెల్లిస్తుంది. అంటే నెలకూ ఒక్కొక్క చిన్నారికి రూ.45, గర్భిణు లకు రూ.112.50



చెల్లిస్తారనమాట. కొత్తగా పథకం ప్రారం భించినా పాత మెనూనే అమలు చేస్తున్నారు.

**వారం మెనూ ఇలా..**

ఒక్కొక్క రోజు ఒక్కొక్క పోషక విలువలు కలిగిన కూరగాయలు, ఆకు కూరలతో భోజనం ఉండేలా మెనూ రూపొందించారు. సోమవారం తల్లులకు అన్నం, దోసకాయ పప్పు, కోడిగుడ్డు కూర, 200 మి.లీ. పాలు అందిస్తారు. పిల్లలకు అన్నం దోసకాయ పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలు ఇస్తారు. మంగళవారం అన్నం, టమాటా పప్పు, కోడి గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు : పులిహెూర, టొమాటో పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ బుధవారం అన్నం, ఆకుకూర పప్పు, కోడి గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ గురు వారం తల్లులకు ఎగ్‌ఫ్రైడ్ రైస్, ఆకుకూర కూరగాయలతో సాంబారు, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం ఆకుకూర, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ శుక్రవారం అన్నం, బీరకాయ లేదా మునగాకు లేదా పాలకూరతో గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం, సొరకాయ పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలు, శనివారం తల్లులకు వెజిటబుల్ రైస్, ఆకుకూర, కూరగాయలతో సాంబారు, 200 మి.లీ పాలు, పిల్లలకు వెజిటబుల్ రైస్, ఆకుకూర, ఉడికించిన కోడిగుడ్డు-1, 100 మి.లీ పాలను అందించనున్నారు.

**గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరిగా ప్రతిరోజు అందించాలి.**

రాష్ట్రంలో మాతా శిశు మరణాలు తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా చాలామంది గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి భోజనం చేయడానికి సుఖంగా లేరని అధికారులకు సమాచారం అందుతుంది. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాల నుంచి అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, చిన్నారులకు మెనూ పదార్థాలు నేరుగా వారికే అందజేశారు.



## దుర్గాదేవి అవతారంలో రేణుక అమ్మవారం

**మాచవరం, మేజర్ న్యూస్:** దేవి శరన్నరాత్రుల్లో ఏడో రోజు చెన్నాయపాలెం లోని రేణుక అమ్మవారు దుర్గాదేవి గా దర్శమిచ్చారు దుర్గాస్వరూపము చూడటానికి మిక్కిలి భయానకమైనప్పటికి ఈమె ఎల్లప్పుడూ శుభ ఫలితాలనే ప్రసాదిస్తుంది అందువల్లన ఈమెను శుభంకరి అని కూడా అంటారు కాబట్టి ఈమెను చూసిన ఏ భయాన్ని గానీ అందోళననుగానీ పొందనవసరంలేదు దుర్గనవరాత్రులలో ఏడు రోజు దుర్గ మాతను ఉపాసిస్తారు ఆరోజు సాధకుని మనస్సు సహ్రాసార చక్రంలో స్ధీరమవుతుంది అతనికి బ్రహ్మాండములోని సమస్త సిద్దులూ కరతలామలములవుతాయి ఈ చక్రంలో స్ధీరమవుతుంది స్వారూపంపైనే స్ధీరమవుతుంది ఈమె సాక్షాత్కారం వల్లన భక్తనికి మహాపుణ్యము లభిస్తుంది అతని సమస్త పాపాలు ఎదురయ్యే విఘ్నాలు పటాపంచలైపోతాయి అతనికి అక్షయ పుణ్యలోప్రాప్తి కలుగుతుంది దర్గ మాత దుష్టులను అంతమొందిస్తుంది దర్గను స్మరించినంత మాత్రనే దానవులూ దైత్యులూ రాక్షసులూ భూత ప్రేతపిశాదాలూ భయంతో పారిపోవటం తథ్యం ఈమె అనుగ్రహంవల్ల గ్రహబాధలు తొలగిపోతాయి ఈమెను ఉపాసించేవారికి అగ్ని జలము జంతువులు మొదలైన వాటి భయం కానీ శుత్రువుల భయం కానీ రాత్రి భయం కానీ ఏ మాత్రం ఉండవు అమ్మవారి కృపవల్ల భక్తులు కు సర్వదా భయవిముక్తులవుతారు అని బ్రహ్మశ్రీ జానపాటి సీతారామశర్మభక్తులకు వివరించారు దర్గమ్మను భక్తులు దర్శంచికొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన చైర్మన్ కొప్పుల సాంబయ్య



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దేవి నవరాత్రుల్లో భాగంగా విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను శనివారం నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య ప్రారంభించారు , క్రీడల్లో ఎంతో మనసుకి ఉత్సాహాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ షరీఫ్ ,కోటి యాదవ్ ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు ,కోట సాయి ,మస్తాన్వలిమాస్టర్ ,వంటలకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అలంకారంలో వాసవీ మాత

**రెంటచింతల మేజర్ న్యూస్ :** మండలంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.దసరా ఉత్సవాల్లో ఏడో రోజు శనివారం స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో గాయత్రి దేవి అలంకారంలో వాసవీ మాత భక్తులకు దర్శనమిచ్చింది. పంచముఖాలతో ఉండే గాయత్రీ దేవి స్వరూపానికి ఎంతో విశిష్టత ఉంది.సకల మంత్రాలకు మూలశక్తిగా,వేదమాతగా ప్రసిద్ధి చెందిన ఈ తల్లి ముక్తా,విద్రుమ, హేమ,నీలం,ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ భక్తులను అనుగ్రహిస్తోంది.పంచముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన దేవతయైన గాయత్రీ దేవిని పూజిస్తే సకల ఉపద్రవాలు తొలగి, బుద్ధి తేజోవంతమవుతుందని భక్తుల విశ్వాసం.భక్తులు మహిమాన్వితమైన గాయత్రి మంత్రాన్ని జపిస్తూ సకల దేవతల ఆశీస్సులు పొందారు.శిరస్సు యందు బ్రహ్మ, హృదయమందు విష్ణువు,శిఖ యందు రుద్రుడు నివసిస్తుండగా త్రిమూర్త్యాంశంగా వెలుగొందుతున్న గాయత్రీ దేవి రూపాన్ని చూసి భక్తులు తరించారు.బంగారు,వంగ, ఆకుపచ్చ వన్నెల చీరల్లో కొలువుదీరిన అమ్మవారికి నైవేద్యంగా పులిహెూర, కేసరి,పులగాలను సమర్పించారు.కాగా దుర్గ గుడిలో కనకదుర్గ అమ్మవారు పార్వతీ దేవి అలంకారంలో,సత్రశాల ఆలయంలో భ్రమరాంబిక అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారు లలితా త్రిపుర సుందరీదేవి దివ్యమంగళ రూపంలో భక్తుల దర్శనమిచ్చారు.





## స్వధార్ కేంద్రాన్ని సందర్శించిన కమలారెడ్డి



గుంటూరు మేజర్ న్యూస్: రాష్ట్ర ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ కమలారెడ్డి గుంటూరులోని స్వధార్ కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా అక్కడ ఉన్న మహిళలను పలకరించారు వారు ఏ విధంగా ఇక్కడకు వచ్చారు వారిపై ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా వారికి అందుతున్న సౌకర్యాలను గురించి కూడా ఆమె అడిగారు వసతి భోజన సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు స్వధార్ లో ఉన్న మహిళతో ముచ్చటించారు వారికి చేతి వృత్తులలో ఇస్తున్న శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో స్వధార్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ వారి ఆశీస్సులతో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలి : ప్రెసిడెంట్ శివారెడ్డి

తుళ్లూరు మేజర్ న్యూస్ : అమ్మ వారి ఆశీస్సులతో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని రాజధాని అమరావతి ప్రాంత తుళ్లూరు మండల వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర వెంకట శివా రెడ్డి అమ్మవారిని వేడుకున్నా రు శనివారం వడ్డమాను గ్రామం లో కొలువై ఉన్న రాజరాజేశ్వరి దేవి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారి నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పలకలు, పెన్నులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సుభిక్షమైన అందిస్తున్నారని అన్నారు ప్రతి ఒక్కరి సంతోష సౌభాగ్యాలతో విరాజిల్లాలని శివారెడ్డి అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో నెక్కల్లు సొసైటీ మాజీ చైర్మన్ చుండు వెంకటరెడ్డి గొట్టం నర్సిరెడ్డి వల్లం రెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు గ్రామస్తులు పెద్దలు పాల్గొని అమ్మవారికి నిత్యం పూజలు నిర్వహించారు.

## సంక్షేమ పథకాలు కావాలంటే జగన్ అవసరం




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవసరమని రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి సూచించారు. గుంటూరు నగర శివారు మిర్చి యార్డు సమీపంలోని హోటల్ అట్లాంటిస్ లో శనివారం 'ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే' అనే అంశంపై ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమానికి రీజనల్ కోఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ... ప్రభుత్వం కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. భారతదేశంలో అత్యధిక విద్యావంతులు ఉన్న పార్టీ వైయస్సార్ పార్టీ అని కొనియాడారు. మహిళల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతం మంత్రి పదవులు కల్పించిన గొప్ప వ్యక్తి సీఎం జగన్ అని వివరించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ప్రతిపాడు నియోజకవర్గ పరిశీలకులు మక్కిన మల్లికార్జునరావు, తాడికొండ నియోజకవర్గం పరిశీలకులు బ్రహ్మ రెడ్డి, గుంటూరు రూరల్ మండలం జడ్పీటీసి తుమ్మల సుబ్బారావు, మిర్చి యార్డ్ డైరెక్టర్ ఇంద్ర, ఆర్ అండ్ బి డైరెక్టర్ పిల్లి మేరీ, కార్పొరేటర్ స్మిత పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం ఫ్లోరింగ్ కు వైఎస్ఎన్ సీ ఫుడ్స్ 5 లక్షల విరాళం అందచేత



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం (శివాలయం)లో జరుగుతున్న చింతామణి ఫ్లోరింగ్ నిర్మాణానికి శనివారం స్థానిక వైఎస్ఎన్ సీ ఫుడ్స్ ఐదు లక్షల రూపాయలు విరాళం అంద జేసింది. దేవాల యంలో సీ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సింగంశెట్టి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ మన్నవ సందీప్ ఐదు లక్షల రూపాయల విరాళంను దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ నేరెళ్ళ లక్ష్మి రాధిక కు అందజేశారు. అనంతరం చైర్మన్ లక్ష్మీ రాధిక మాట్లాడుతూ దేవాల యంలో జరిగే చింతామణి ఫ్లోరింగ్ కు ఐదు లక్షల విరాళం ఇచ్చిన సీ ఫుడ్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్ లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. దేవస్థానంలో సుమారు రెండున్నర కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి జరుగుతున్నాయ న్నారు. రెండు కోట్ల రూపాయల వ్యయంతో చింతామణి ఫ్లోరింగ్ పనులతో పాటు గర్భాలయం, స్వామి వారి అంతరాలయం, ముఖ మండపం, విజయ గణపతి ఉపాలయం తదితర అభివృద్ధి పనులు జరుగుతు న్నాయన్నారు. దాతలు ముందుకు వచ్చి దేవాల యం అభివృద్ధిలో సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యులు కొల్లి వెంకట బాబురావు, అద్దంకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి రెండు పాదాలపై నడుస్తుంది : కత్తెర సురేష్ కుమార్



తాడికొండ మేజర్ న్యూస్: సంక్షేమం అభివృద్ధిని రెండు పాదాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నడుపుతున్నారని తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జి కత్తెర సురేష్ కుమార్ చెప్పారు ఫిరంగిపురం మండలం వేమవరంలో శనివారం జరిగిన జగన న్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు సిబ్బంది ఇంటింటికి వెళ్లి అనారోగ్యానికి గురైన వారిని శిబిరాలకు తీసుకువచ్చి ఉచితంగా పరీక్షలు నిర్వ హించి మందులు కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు ఇటువంటి బృహత్తర కార్యక్రమం దేశంలో ఎక్కడా కూడా జరగటం లేదని తెలిపారు సంక్షేమ ఇస్తున్నాము కదా అని అభివృద్ధిని మరచిపోలేదని తెలియజేశారు రెండిటినీ రెండు కళ్ళుగా భావించి అమలు చేస్తున్నారని తెలియ జేశారు ఇటువంటి ముఖ్యమంత్రి తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను అన్ని అమలు చేయడమే కాకుండా చెప్పనివి కూడా చేస్తున్నట్లు వెల్లడించారు రానున్న ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డిని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు 14 ఏళ్ల చంద్రబాబు పరిపాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని విమ ర్శించారు ఈ సందర్భంగా మెడికల్ క్యాంపులను పరిశీలించారు వైద్యులకు పలు సూచనలు చేశారు ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు ఐసీడీఎస్ వారు తయారు చేసిన పదార్థాలను రుచి చూశారు కార్యక్రమంలో జడ్పీటీసి కత్తి రేణమ్మ మండల పార్టీ అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి సర్పంచ్ ఎం శివకుమారి చిట్టా అంజిరెడ్డి జేమ్స్ ఇన్నయ్య సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీ కాళికా దేవిగా దర్శనం



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక గంటలమ్మ చెట్టు వీధిలో 161 ఏండ్లుగా భక్తుల పూజలందుకుంటున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దసరా నవరాత్రోత్సవాలు నేత్ర పర్వంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ కాళికా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిం ది. ఆలయ అధ్యక్షులు కొత్తూరి వెంకట నరసిం హారావు పర్యవేక్షణలో జరుగుతు న్న ఉత్సవాలు శోభాయమానంగా భక్తులను ఆకట్టుకుంటున్నాయి .అమ్మవా రికి ప్రత్యేక పూజలు,నిత్య పూజలు, అభిషేకాలు, చండీ హోమ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని అమ్మవారిని సేవించుకుంటున్నా రు. శుక్రవారం మూలా నక్షత్రం రోజున భక్తుల రద్దీ రాత్రి పన్నెండు గంటల వరకు కొనసాగి అమ్మవారిని దర్శించుకున్నారని కమిటీ కార్యదర్శి తెల్లాకుల లక్ష్మీ గురు ప్రసాద్ తెలిపారు. నిర్వాహ కులు భక్తులకు తీర్థప్రసాదములు అందజేశారు. పాలక వర్గ కోశాధికారి పెనుగొండ వెంకట శ్రీనివాసరా వు,దోగిపర్తి సుజాత, చీతిరాల వెంకట పుల్లారావు, గుడివాడ ముత్యాలరావు తదితర సభ్యులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మాటలకందని విషాదం.. బిడ్డకు జన్మనిచ్చిన ఆస్పత్రికే భర్త మృతదేహం

కారంపూడి, మేజర్ న్యూస్ : 3 గంటలుగా 3 ఆస్పత్రుల చుట్టూ 70 కి.మీ మేర గర్భిణి నరకయాతన.. చివరకు బిడ్డను ప్రసవించిన సమ యానికి ఆస్పత్రికి భర్త మృతదేహం.. వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని సొంత జిల్లా పల్నా డులో జరిగిన మాటలకందని విషాదమిది. పల్నా డు జిల్లా కారంపూడికి చెందిన రామాంజిని అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో.. శుక్రవా రం రాత్రి 10గంటలకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ వైద్య సదుపాయా లు సరిగా లేవని గురజాల ప్రభుత్వా స్పత్రికి వెళ్లమ ని వైద్యులు సూచించారు. దీంతో రాత్రి 11 గంటలకు గురజాల ఆస్పత్రికి వెళ్లారు. ఇక్కడ కూడా వైద్య సదుపాయాలు సరిగా లేవని 70 కి.మీ. దూరంలో ఉన్న నరసారావుపేట ప్రభు త్వాస్పత్రికి వెళ్లమని వైద్యులు సిఫార్సు చేశారు. అయితే, నరసరావుపేట ఆస్పత్రి వద్దకు చేరగానే రామాంజిని ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఇదే క్రమం లో కారంపూడి నుంచి గురజాల వరకు తోడుగా వచ్చిన ఆమె భర్త ఆనంద్ (40).. ఇంటికి వెళ్లి డబ్బులు తెస్తానని బయలుదేరాడు. బైక్పై ఇంటికి వెళ్లి తిరిగొస్తూ.. మార్గమధ్యంలో జోలకల్లు వద్ద రహదారిపై ఉన్న పెద్ద గుంతలో పడి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు ఆనంద్ను నరసరావుపేటకు తరలించారు. ఆస్పత్రి వద్దకు చేరగానే ఆనంద్.. బిడ్డను చూడకముందుకే కన్ను మూశారు. దీంతో భార్యను దగ్గరుండి చూసుకో వాల్సిన భర్త విగత జీవుడిగా కనిపించడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. సాధారణ కాన్పు కూడా చేయలేని దయనీయ స్థితిలో కారం పూడి, గురజాల ఆస్పత్రులు ఉండటం, 70 కి.మీ దూరంలో ఉన్న ఆస్పత్రికి వెళ్లాల్సి రావడం బాధాక రమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పేదలపై పెత్తందారీ పోకడలంటే ఇవే : నారా భువనేశ్వరి

గుంటూరు, మేజర్ న్యూస్ : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శ్రీకాకుళం నుంచి కుప్పం వరకూ సైకిల్ యాత్ర చేస్తున్న తెదేపా కార్యకర్తపై పుంగనూరులో వైకాపా నాయకుడు రెచ్చిపోయిన ఘటనపై నారా భువనేశ్వరి స్పందించారు. వైకాపా నేత తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "పుంగనూరు ఘటన పెత్తందారీ పోకడలకు నిదర్శనం. రాష్ట్రంలో రౌడీ రాజకీయానికి ఈ దాడి ఒక ఉదాహరణ. బిహార్లో కూడా ఇంత అరాచక పరిస్థితులు లేవు. పేదలపై పెత్తందారీ పోకడలు అంటే ఇవే. తెలుగుదేశం అంటే ఒక కుటుంబం. మా నేతలను అక్రమంగా జైలులో పెట్టారని నిరసన కూడా చేయకూడదా? కార్యకర్తలకు సైకిల్ యాత్ర చేసే హక్కు కూడా లేదా?సామాన్యులకు చేసిన అవమానం ప్రజలంతా గమనించారు. ఎల్లకాలం నియంతల పెత్తనం సాగదు. అంతిమ విజయం ప్రజాస్వామ్యానిదే" అని భువనేశ్వరి అన్నారు. ఈనెల 24న భువనేశ్వరి తిరుమల శ్రీవారిని దర్శించుకుని అదే రోజు చంద్రబాబు స్వగ్రామం నారా వారిపల్లికి వెళ్లారని తెదేపా విస్తృతస్థాయి సమావేశంలో నారా లోకేశ్ వెల్లడించారు. 25న చంద్రగిరి నియోజకవర్గం నుంచి 'నిజం గెలవాలి' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. చంద్రబాబు అరెస్టు వార్త విని ఆవేదనతో చనిపోయిన కుటుంబాలను ఆమె పరామర్శించనున్నారు.

# పాలస్తీనా సంక్షోభం...పట్టు సాధించే దెవరు..?

**హమాస్ మూర్ఖత్వంతో చేసిన రాకెట్ దాడుల ఫలితంగా ఇజ్రాయిల్ నెత్తురోడింది. ప్రతీకారంగా ఇజ్రాయిల్ 'గాజా'ను అష్ట దిగ్బంధం చేసి ప్రజలకు నీరు, ఆహారం, మందులు దొరకకుండా చేసి ప్రజలు ఆకలితో అలమటించేలా చేస్తోంది. హమాస్‌ను పూర్తిగా మట్టుపెట్టాలని భూతల దాడికి సిద్ధమైంది. పశ్చిమాసియాలో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకు రావటానికి భారత ప్రభుత్వం 'ఆపరేషన్ అజయ్' పేరుతో ప్రజలను తరలిస్తోంది. 'అజయ్' విజయవంతమైంది. మరి యుద్ధంలో మూర్ఖంగా మొండితనంతో పోరాడుతున్న హమాస్ గెలుస్తుందా లేక ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న ఇజ్రాయిల్ గెలుస్తుందా.....ముందుగా ఈ సమస్య పూర్వాపరాలు తెలుసుకుందాం!.**

పాలస్తీనాలోని గాజాలో అధికారంలో ఉన్న పాలస్తీనా సాయుధ సంస్థ హమాస్ గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్‌పై వేలాది రాకెట్లను ప్రయోగించింది. హమాస్ సాయుధులు ఇజ్రాయెల్ లోకి ప్రవేశించి పౌరులపై కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో, హమాస్ రాకెట్ దాడుల్లో సుమారు 200 మంది వరకు ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈభయంకరమైన యుద్ధం లో వందలాది మంది మరణిస్తున్నారు. వేలాది మంది గాయపడుతున్నారు. పరిస్థితి రోజు రోజుకి దారుణంగా ఉండడంతో భారతదేశం ఇజ్రాయిల్ నుండి భారతీ యులను తిరిగి తీసుకువచ్చే పని ముమ్మరం చేస్తోంది. ప్రస్తుతం పాలస్తీనా గ్రూప్ హమాస్‌తో యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్ దేశంలో 20,000 మందికి పైగా భారతీయులు నివసిస్తున్నారు.

**ప్రపంచంలోనే అత్యంత పురాతన సంఘర్షణ**

పాలస్తీనా వివాదం ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, కొనసాగుతున్న సంఘర్షణలలో ఒకటి. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదానికి అనేక కారణాలున్నాయి. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య ప్రస్తుతం కొనసాగుతున్న రక్తపాత సంఘర్షణను అర్థం చేసుకోవాలంటే, ఆ స్థలం, దానితో సంబంధం ఉన్న వ్యక్తుల నేపథ్యాన్ని అర్థం చేసుకోవాలి. ప్రస్తుత సంఘర్షణకు 20వ శతాబ్దంలో మూలాలు ఉన్నప్పటికీ, ఈ ప్రాంతానికి చెందిన పురాతన చరిత్రను కూడా తెలుసుకోవాలి. అక్కడి మతపరమైన,చారిత్రక ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి.

**పురాతన చరిత్ర**

క్రీస్తుపూర్వం ఆరవశతాబ్దంలో, జెరూసలేంను బాబిలోనియన్లు స్వాధీనం చేసుకున్నారు. యూదులు బాబిలోన్‌కు బహిష్కరించబడ్డారు. అనేక శతాబ్దాల వరకు, ఇజ్రాయెల్ ప్రాంతాన్ని పర్షియన్లు, రోమన్లు, గ్రీకులు, అరబ్బులు, ఫాతిమిడ్లు, సెల్జుక్ టర్క్స్, క్రూసేడర్లు, ఈజిప్షియన్లు, మామ్లుక్స్ మరియు చివరకు ఒట్టోమన్లు వంటి అనేక సమూహాలు పాలించబడ్డాయి.

19వ శతాబ్దంలో, ఆస్ట్రో-హంగేరియన్ యూదు పాత్రికేయుడు, థియోడర్ హెర్జల్, యూదుల కోసం పాలస్తీనాలో యూదుల మాతృభూమి ఆలోచనను ప్రచారం చేశాడు. మే 1948లో, డేవిడ్ బెన్ గురియన్ ప్రధాన మంత్రిగా ఇజ్రాయెల్ స్వతంత్ర దేశంగా ప్రకటించబడింది.

**ఇజ్రాయెల్-పాలస్తీనా భౌగోళిక స్థితి ఏమిటి?**

ఇజ్రాయెల్ పశ్చిమాసియాలోని ఒక చిన్న దేశం, ఇజ్రాయెల్ పశ్చిమాన మధ్యధరా సముద్రం, దక్షిణాన ఈజిప్ట్, తూర్పున జోర్డాన్, సిరియా, ఉత్తరాన లెబనాన్ సరిహద్దులుగా కలిగి ఉన్నది. వెస్ట్ బ్యాంక్ దాని తూర్పు భాగంలో ఉంది. ఇక్కడ 'పాలస్తీనా నేషనల్ అథారిటీ' పాలస్తీనా ప్రజల కోసం ప్రభుత్వాన్ని నడుపుతుంది. దీనిని ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించింది. ఇజ్రాయెల్ కు నైరుతి భాగంలో ఒక స్ట్రిప్ ఉంది. దాని చుట్టూ రెండు వైపులా ఇజ్రాయెల్, ఒక వైపు మధ్యధరా సముద్రం, మరొక వైపు ఈజిప్ట్ ఉన్నాయి. దీనిని గాజా స్ట్రిప్




అంటారు. వెస్ట్ బ్యాంక్, గాజా స్టిప్‌లను పాలస్తీనా అని పిలుస్తారు. ఫతా వెస్ట్ బ్యాంక్‌లో ప్రభుత్వాన్ని నడుపుతోంది. గాజా స్ట్రిప్ హమాస్ ఆధీనంలో ఉంది. వెస్ట్ బ్యాంక్‌కు కాస్త దూరంగా ఉన్న గాజా స్ట్రిప్‌పై పాలస్తీనా ప్రభుత్వానికి నియంత్రణ లేదు. 2007లో తిరుగుబాటు అనంతరం ఆ ప్రాంతాన్ని హమాస్ తన ఆధీనంలోకి తీసుకుంది. అప్పటి నుంచి హమాస్ పాలనే కొనసాగుతోంది.

**ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదం ఏమిటి?**

ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదం 100 సంవత్సరాలకు పైబడింది. మొదటి ప్రపంచ యుద్ధంలో ఒట్టోమన్ సుల్తానేట్ ఓటమి తరువాత, పాలస్తీనా అని పిలువబడే భాగాన్ని బ్రిటన్ స్వాధీనం చేసుకుంది. అప్పట్లో ఇజ్రాయెల్ అనే దేశమే లేదు. ఇజ్రాయెల్ నుంచి వెస్ట్ బ్యాంక్ వరకు ఉన్న ప్రాంతాన్ని పాలస్తీనా భూభాగం అని పిలిచేవారు.

పాలస్తీనాను యూదు ప్రజలకు 'జాతీయ నివాసం'గా ఏర్పాటు చేయాలని అంతర్జాతీయ సమాజం బ్రిటన్‌ను కోరడంతో పాలస్తీనియన్లు, యూదుల మధ్య వివాదం మొదలైంది. ఇది తమ పూర్వీకుల ఇల్లు అని యూదులు విశ్వసించారు. మరోవైపు, పాలస్తీనా అరబ్బులు ఇక్కడ పాలస్తీనా పేరుతో కొత్త దేశాన్ని సృష్టించాలని కోరుకున్నారు. కొత్త దేశాన్ని ఏర్పాటు చేయాలనే బ్రిటన్ ఎత్తుగడను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ విధంగా పాలస్తీనా-ఇజ్రాయెల్ వివాదం మొదలైంది.

1920-1940 మధ్య యూరప్‌లో యూదులపై దురాగతాలు జరిగాయి. ఎక్కడెక్కడో ఉన్న యూదులు మాతృభూమిని వెతుక్కుంటూ ఇక్కడికి రావడం ప్రారంభించారు. ఇది తమ మాతృభూమి అని, ఇక్కడే తమ సొంత దేశాన్ని సృష్టిస్తామని యూదులు విశ్వసించారు. ఆ సమయంలో యూదులు, పాలస్తీనియన్ల మధ్య హింస కూడా జరిగింది. 1947లో ఐక్యరాజ్యసమితి యూదులు, అరబ్బుల కోసం ప్రత్యేక దేశాలను సృష్టించేందుకు పిలుపునిచ్చింది. జెరూసలేంను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతామని ఐక్యరాజ్యసమితి హామీ ఇచ్చింది.

ఐక్యరాజ్యసమితి చేసిన ఈ ప్రకటనను యూదులు అంగీకరించినప్పటికీ, అరబ్ ప్రజలు వ్యతిరేకించారు. ఈ కారణంగా ఇది ఎప్పుడూ అమలు కాలేదు. ఈ సమస్యను బ్రిటన్ పరిష్కరించలేక అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆ తర్వాత 1948లో యూదు నాయకులు ఇజ్రాయెల్‌ను సృష్టిస్తున్నట్లు ప్రకటించారు. పాలస్తీనియన్లు దీనిని వ్యతిరేకించారు. ఇరుపక్షాల మధ్య మొదటి యుద్ధం ప్రారంభమైంది.

**ప్రస్తుత సంక్షోభం**

హమాస్ మెరుపు రాకెట్ల దాడికి ప్రతిగా ఇజ్రాయెల్ 'గాజా'ను అష్టదిగ్బంధనం చేసింది. 24గంటల్లోగా గాజాను ఖాళీ చేసి వెళ్ళిపోవాలని విమానాల నుండి కరపత్రాలు జారవిడిచింది. ప్రస్తుతం ఆహారం, నీరు దొరకక గాజా ప్రజలు అల్లాడుతున్నారు. ఇజ్రాయిల్ హెచ్చరికకు భయపడి ఉత్తర గాజాను ఖాళీ చేసి వెళుతున్న వారిని హమాస్ అడ్డుకుంటున్నది. ప్రజలను రక్షణ కవచాలుగా చేసుకోవాలన్నది వారి ఆలోచన. ప్రపంచంలోనే అత్యంత జనసాంద్రత గల పట్టణాల్లో



గాజా ఒకటి. అందుకే హమాస్ మిలిటెంట్లను ఏరివేయటానికి ఇజ్రాయిల్ పౌరులను 'గాజా' నుండి ఖాళీ చేయించాలని చూస్తోంది.

ఇప్పటికే ఇజ్రాయిల్ గాజాపై బాంబుల వర్షం కురిపిస్తోంది. దాదాపు 3లక్షల మంది సైన్యం గాజా సరిహద్దులలో ఉంది. హమాస్‌కు దాదాపు 30వేల సైన్యం మాత్రమే ఉంది. ఇజ్రాయిల్ సైనికశక్తి, ఆయుధాల ముందు 'హమాస్' పసికూనే. అంటే గాజాను ఆక్రమించుకోవటం ఇజ్రాయిల్‌కు పెద్ద కష్టం కాదు.

**ప్రపంచ స్పందన :**

మొదటయుద్ధం ప్రారంభించినది 'హమాస్' కావటంతో ఇజ్రాయిల్ గాజాపై చేసే దాడులను ప్రతీకార దాడులుగా, తమ ఆత్మరక్షణ కోసం చేస్తున్న పనిగా సమర్థించుకుంటోన్నది. ఇస్లామిక్ దేశాలు పైకి పాలస్తీనాను సమర్ధిస్తున్నప్పటికీ అవి రెండుగా చీలిపోయాయి. కొన్ని దేశాలు ఇజ్రాయిల్‌పై మెతక వైఖరి అవలంబిస్తున్నాయి. అమెరికా ఎప్పటిలాగే ఇజ్రాయిల్‌కు పూర్తిగా అండగా నిలుస్తోంది. అమెరికా తననౌకా దళాన్ని కాపలా పంపడంతో పాటు అన్నివిధాలా అభయహస్తం అందిస్తోంది. బ్రిటన్, ఫ్రాన్స్ తదితర దేశాలు ఇజ్రా యెల్‌కు అండగా ఉన్నాయి. చైనా మాత్రం ఇజ్రాయిల్ దాడులను ఖండించింది. భారతదేశం హమాస్ దాడిని తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయిల్‌కు అండగా నిలుస్తామని తెలిపింది.ఐతే పాలస్తీనా ప్రాంతంలో ఆదేశ స్వయంప్రతిపత్తి కాపాడాలని, చర్చల ద్వారా శాంతి యుతంగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది.

**ఇజ్రాయిల్ లోని భారతీయుల కోసం "ఆపరేషన్ అజయ్"**

ఇజ్రాయిల్ పై పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్ రాకెట్ దాడులు పూర్తిస్థాయి యుద్ధంగా మారిన నేపథ్యంలో భారతదేశం, ఇజ్రాయిల్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకురావటంకోసం ఆపరేషన్ అజయ్‌ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ ను విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పర్యవేక్షిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక చార్టర్ విమానాలు, ఇతర ఏర్పాట్లు చేశారు.

**భస్మాసుర హస్తం :**

ఇజ్రాయిల్‌లో మారణకాండకు పాల్పడిన హమాస్‌ను పాముకు పాలుకు పాలుపోసి పెంచినట్లు చేరదీసినది ఇజ్రాయిల్. పశ్చిమాసియాలో అరాఫత్ ప్రాబల్యం తగ్గించడానికి ఆయన నాయకత్వంలోని ఫతాకు వ్యతిరేకి అయిన హమాస్‌ను ఇజ్రాయిల్ పరోక్షంగా బలోపేతం చేసింది. క్రమేణా బలపడ్డ హమాస్ చివరికి ఇజ్రాయిల్‌నే కాటువేసింది. మరోవైపు నేడు గాజాలోని పాలస్తీనా వాసుల భవితవ్యం కూడా హమాస్ చేతుల్లోనే ఉంది. ఇజ్రాయిల్‌తో శాంతి చర్చలు జరపడం లేదా లొంగిపోవడం చేస్తేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పారిపోయిన గాజా ప్రజలు మళ్ళీ తమ స్వస్థలాలకు చేరుకొని ప్రశాంతంగా జీవించే అవకాశం ఉంటుంది.

ప్రస్తుత ప్రపంచ రాజకీయాలు 'కర్ర ఉన్న వాడిదే బర్రె' అనే రీతిలో ఉన్నాయి. ఐక్యరాజ్యసమితికి విలువ లేకుండా పోయింది. హమాస్ మూర్ఖత్వపు దాడితో గాజా ప్రజలు అల్లాడుతున్నారు. అమెరికా అండతో ఇజ్రాయిల్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది.

**యుద్ధానికి ముగింపు ఎలా? :**

ప్రస్తుత పరిస్థితులలో యుద్ధం దీర్ఘకాలం జరిగేలా కనిపిస్తోంది. గాజాలోని సొరంగాలలో దాగివున్న మిలిటెంట్లను పూర్తిగా తుడిచిపెట్టాలనే ఇజ్రాయిల్ ఆకాంక్ష నెరవేర్చుకోవటం కోసం భూతల యుద్ధం బాంబు దాడులు చేస్తే భారీగా సామాన్యజనం హతమవుతారు. ఇప్పటికే ఇజ్రాయిల్‌పై ప్రపంచం నలుమూలల నుండి దాడులు ఆపాలని ఒత్తిడి పెరుగుతోంది. సామాన్యులు నష్టపోకుండా యుద్ధం ముగించడం ఇజ్రాయిల్‌కు కత్తి మీదసామే. ఈ యుద్ధం మరింత కాలం కొనసాగితే ప్రపంచంపై ముఖ్యంగా చమురు దిగుమతులపై ప్రభావం పడుతుంది. రష్యా ఉక్రెన్ యుద్ధ ప్రభావం నుండి ఇప్పుడే కోలుకుంటున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మళ్ళీ పెను ప్రమాదంలో పడుతుంది.

ఇజ్రాయిల్, పాలస్తీనాలు శాంతి చర్చల ద్వారా తమ సరిహద్దులను గౌరవించుకుంటూ మసలినపుడే పశ్చిమాసియాలో శాంతి కుసుమం వికసిస్తుంది. ప్రపంచ దేశాలు అందుకు తగిన విధంగా ఇరుపక్షాలపై ఒత్తిడి తెచ్చి ఒప్పించాలి.



- డా॥ వి.సతీష్

## హమాస్

పాలస్తీనా ప్రజల ప్రయోజనాల పరిరక్షణ లక్ష్యంగా, పాలస్తీనా విప్లవ సమయంలో 1987లో హమాస్ ఏర్పడింది. దీన్నే ఇస్లామిక్ రెసిస్టెన్స్ మూవ్ మెంట్ అని కూడా పిలుస్తారు. ఈ సంస్థకు ప్రధానంగా ఇరాన్ షియా ముస్లింల నుంచి, షియా అధికార గణాల నుంచి అన్నిరకాలుగా మద్దతు లభించింది. ఈజిప్ట్ లో ఏర్పడిన అతివాద సంస్థ 'ముస్లిం బ్రదర్ హుడ్' కూడా హమాస్ ను గట్టిగా సపోర్ట్ చేసింది. పాలస్తీనాలో హమాస్ కు అన్ని వర్గాల నుంచి ప్రబలమైన మద్దతు లభిస్తోంది. గాజా స్ట్రిప్ లో 2007 నుంచి హమాస్ సంస్థనే అధికారంలో ఉంది. ఫతా వర్గంతో పోరులో విజయం సాధించిన అనంతరం గాజా స్ట్రిప్ పై హమాస్ పట్టు సాధించింది. 2006 లో పాలస్తీనా పార్లమెంటరీ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం గాజాపై హమాస్ పట్టు మరింత పెరిగింది.

హమాస్ లోని సాయుధ విభాగం పేరు ఇజ్ ఎల్ దీన్ అల్ ఖాసం బ్రిగేడ్స్ (Izz el-Deen al-Qassam Brigades). ఇజ్రాయెల్ పై దాడులకు ఈ సంస్థ ప్రణాళికలు రచిస్తుంది. అమలుచేస్తుంది. ప్రస్తుతం ఇజ్రాయెల్ పై రాకెట్ దాడులకు పాల్పడడమే కాకుండా, ఇజ్రాయెల్‌లోకి సాయుధ దళాలను, ఆత్మాహుతి దళాలను పంపించదనే ఆరోపణలను ఈ సాయుధ సంస్థ ఎదుర్కొంటోంది. హమాస్ ను ఉగ్రవాద సంస్థగా అమెరికా, ఇజ్రాయెల్, కెనడా, యూరోపియన్ యూనియన్, ఈజిప్ట్, జపాన్ తదితర దేశాలు గుర్తించాయి.

## జెరూసలేంపై వివాదం

జెరూసలేం నగరం జుడాయిజం, ఇస్లాం, క్రిస్టియానిటీ మూడు మతాలకు చాలా ముఖ్యమైనది. అల్-అక్సా మసీదు జెరూసలేంలో ఉంది. ఇది ఇస్లాంలోని అత్యంత పవిత్రమైన మసీదులలో ఒకటి. ముస్లింలకు, మక్కా మదీనా తర్వాత జెరూసలేం మూడవ పవిత్ర నగరం. బైబిల్ రాజు డేవిడ్ స్థాపించిన పురాతన ఇజ్రాయెల్ రాజ్యానికి రాజధానిగా ఉన్నందున ఈ నగరం యూదులకు ముఖ్యమైనది. ఇక్కడ టెంపుల్ మౌంట్ యూదు మతానికి చెందిన వారు ప్రార్థన చేస్తారు. జెరూసలేంలోని క్రైస్తవులకు సంబంధించి చర్చ్ ఆఫ్ ది హెూలీ స్పిరిట్ ఉంది. ఈ ప్రదేశం యేసు క్రీస్తు మరణం, శిలువ వేయడం, పునరుత్థానం కథకు ప్రధానమైనది. ఈ కారణంగానే ఈ నగరం మూడు మతాలకు కీలకంగా మారింది.

# ఆరేమండలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : అరేమండ గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. నిరుపేదల పాలిట వరంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిలుస్తోంది. పొన్నూరు నియోజకవర్గం లోని మండలాల్లో స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యంలో ప్రజల విశేష స్పందన లభిస్తుంది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్యాంపులలో ప్రైవేట్ ఆసుపత్రుల కంటే మెరుగైన వైద్యం అందిస్తు న్నారు. అలానే అత్యంత ఖరీదైన మందులను కూడా ఉచితంగా పేద రోగులకి అంద జేశారు. దీంతో ప్రజలు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తు న్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత మూడు వారాలుగా కొనసాగుతున్న ఉచిత ఆరోగ్య శిబిరాలు, సురక్ష క్యాంపుల్లో ప్రజలకి ఉచితంగా పలు రకాల ఆరోగ్య పరీక్షలు చేశారు. అలాగే రోగులకు చికిత్స అందిస్తూ మందులను ఉచితంగా అందజేస్తున్నారు. పేద ప్రజలకు లబ్ధి జరుగుతున్న మహోన్నతమైన కార్యక్రమం నకు శ్రీకారం చుట్టిన శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్, గ్రామ సర్పంచ్ సిద్ధంశెట్టి సంజీవయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు, తాళ్లపాలెం సర్పంచ్ చుండూరు వీరయ్య, పట్టణ జెసిఎస్ కన్వీనర్ అమెరినేని సాంబశివరావు, బీసీ నాయకులు దాసరి శివరామ కృష్ణ, సచివాలయ సిబ్బంది,గ్రామ వైసీపీ నాయకులు, పీహెచ్సీల వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్మాన్ భవ వైద్య శిబిరం



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణ నిడుబ్రోలు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారానికొక రోజు నిర్వహించే ఆరోగ్య మేళా శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భవః కార్యక్రమం లో పొన్నూరు శాసన సభ్యులు కిలారి వెంకట రోశయ్య సూచనల మేరకు గర్భిణీ ,ప్రసవ మహిళలకు ప్రత్యేక వైద్య సేవలతో పాటు స్పెషలిస్ట్ డాక్టర్ లచే వైద్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో... పొన్నూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, పట్టణ జేసీఎస్ కన్వినర్ అమెరినేని సాంబశివరావు , హాస్పిటల్ డాక్టర్లు రేష్మ, ఫిరోజ్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, ప్రత్యేక స్పెషల్ డాక్టర్లు తదితర విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# బెంతో ఒరియాలకు కల్పించబడిన అన్ని హక్కులను కల్పించాలి : వేదవర బిసాయి

తాడేపల్లి మేజర్ న్యూస్ : రాజ్యాంగ బద్ధంగా బెంతొ ఒరియాలకు కల్పించబడిన అన్ని హక్కులను కల్పించాలనీ ఆదిమ జాతి బెంతొ ఒరియా సమాజ్ అధ్యక్షులు వేదవర బిసాయి డిమాండ్ చేశారు. శనివారం తాడేపల్లి మండల పరిధిలోని ఉండవల్లిలో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు ఏ రాయితీలు అయితే కల్పిస్తున్నారో అవి ఆదిమ జాతి బెంతు ఒరియా సమాజ్ కులాల వారికి కల్పించాలని అన్నారు. ఇచ్చాపురంలో ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్ స్థాపించాలని అన్నారు. గిరిజనులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను ఆదిమ జాతి బెంతొ ఒరియా సమాజ్ కులాల వారికి కల్పించాలని కుల ధ్రువీ కరణ పత్రం ఇవ్వాలని అన్నారు.ఎస్సీ ఎస్టీ జాబితాలో 17వ వరుసలో బెంతొ ఒరియా పేరు నమోదయిందని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా బెంతొ ఒరియాలకు కల్పించబడిన అన్ని హక్కులను కల్పించా లని కోరారు. బహుజన ఉద్యమకారుడు గవ్వల ఓబులేసు మాట్లాడుతూ బెంతొ ఒరియా సమాజ్ కులాల వారికి కుల సర్టిఫికెట్ ఇవ్వాలని అన్నారు. బెంతో ఒరియాలో మేధావులు చదువుకున్న విద్యార్థులను ఇబ్బందుల కు గురి చేస్తున్నారని అన్నారు.బెంతో ఒరియా హక్కుల సాధనకై బెంతొ ఒరియల కలిసి రావాలని పిలుపునిచ్చారు.



# వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : తహసిల్దార్ రత్నం



పెదకాకాని మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెదకాకాని తహసిల్దార్ రత్నం పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని నంబూరు గ్రామంలో ఎంపీపీ స్కూల్ ఆవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో తహసిల్దార్ పాల్గొన్నారు కార్యక్రమంలో ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొని శిబిరానికి హాజరైన ప్రజలకు వైద్య పరీక్షల నిర్వహించి మందులు పంపిణీ చేశారు కంటి సమస్యలు ఉన్నవారికి ప్రత్యేకంగా కంటి పరీక్షలు నిర్వహించారు.

# సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష



తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లి పట్టణంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం 14వ సచివాలయ పరిధిలోని కే.ఎల్. రావు కాలనీ. సీతానగరం ప్రాంతానికి సంబంధిం చిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, తాడేపల్లి పట్టణ జె.సి.ఎస్. కన్వీనర్ ఈదులమూడి డేవిడ్ రాజు పాల్గొని ముందుగా దివంగత నేత డాక్టర్" వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంగన్వాడి వారు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఒక గర్భిణీ మహిళకు అంగన్వాడి కిట్టు అందజేశారు.అలాగే వైద్యం నిమిత్తం వచ్చిన రోగులకు ఉచిత మందులు కిట్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బిక్కిరెడ్డి శివారెడ్డి .పి.శ్రీనివాసరావు, వైద్యాధికారి డాక్టర్" కిరణ్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్ భవాని, ఆరోగ్య మిత్ర సూర్యనారాయణ, వైసీపీ తాడేపల్లి పట్టణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, బాల సాని అనిల్,బత్తుల దాసు, తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శ చిలుకోటి శ్రీనివాస మధు, జి.పద్మ,బి .రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# 6వ బెటాలియన్‌లో పోలీసు అమర వీరుల దినోత్సవం





మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి ఎపిఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్ లో శనివారం పోలీసు అమరవీరుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 6వ బెటాలియన్ కమాండెంట్ ఐపిఎస్, కె ఎస్ ఎస్ వి సుబ్బారెడ్డి పాల్గొన్ని విధి నిర్వహణలో అమరులు అయిన పోలీసు అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు. అమరులు అయిన పోలీసులు వారి సేవలను గుర్తు చేసుకున్నారు. బెటాలియన్ లోని వేసి అమరులైన పోలీసు కుటుంబాలను కలసి వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఈ ఎస్ సాయి ప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్ దేవానంద్, డిఎస్పి మురళీకృష్ణ బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నారా లోకేష్ సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ

తాడేపల్లి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన నారా లోకేష్ తాడేపల్లి లో ఏర్పా టుచేసిన సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఉదయం టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో పేషెంట్లకు ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గం లో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని



అన్నారు. ప్రతిరోజు సుమారు 150 మంది పేషెంట్లు సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సురేష్, సిబ్బంది భాగ్యశ్రీ, గాయత్రి, షరీఫ్, బాలకుమారి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా దేవిగా శ్రీ భ్రమరాంబ అమ్మవారు

పెదకాకాని మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెదకాకానిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవములలో భాగంగా శనివారం శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ దుర్గా దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు నవరాత్రి పర్వదినంలలో వివిధ ప్రత్యేక రూపములలో శ్రీ భ్రమరాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు భక్తులకు సకల సౌకర్యాలను అమ్మవారి దర్శనం సులభతరంగా అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకర్ రావు తెలిపారు శనివారం నవరాత్రి ఉత్సవములలో ఏడవ రోజు ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ 10 గంటలకు విఘ్నేశ్వర పూజ మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు సాయంత్రం ఐదు గంటలకు శ్రీ భ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చనలు 6 గంటలకు హారతులు ఆలయ ప్రదక్షిణలు భక్తులకు తీర్థ ప్రసాదం వినియోగము జరిగింది ఆలయ యాగశాల నందు చండీ రుద్ర హోమములు జరిగాయి ఉభయ దాతలు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఉచిత అన్నదాన ప్రసాదమును నిత్య అన్నదాన భవనము నందు భక్తులకు అందజేశారు ధర్మ ప్రచార వారోత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో శనివారం సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు



# జిల్లాన్యాయ సేవాధికార సంస్థలో న్యాయ విజ్ఞాన సదస్సు




గుంటూరు, మేజర్ న్యూస్ : ఒకటవ జిల్లా జడ్జి, ఇంచార్జి జిల్లా జడ్జి ,, చైర్మన్ జిల్లాన్యాయ సేవాధి కార సంస్థ గుంటూరు వారి ఆధ్వర్యంలో శనివారం న్యాయ సేవ సదన్‌లో లీగల్ అవేర్నెస్ కార్యక్రమా న్ని నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ స్వాతి మహిళా సంఘ్ బెంగళూర్, వారు సంయు క్తంగా న్యాయ సేవ సదన్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు నిర్వ హించబడిన న్యాయ విజ్ఞాన సదస్సులో ప్యానెల్ లాయర్లు, పోలీస్ అధికారులు, లా విద్యార్థులు మరియు కమ్యూనిటీ బేసెడ్ ఆర్గనైజేషన్స్ పాల్గొన్నారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులోఒకటవ జిల్లా జడ్డి, ఇంచార్జి జిల్లా బడ్జి చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు సి హెచ్ రాజగోపాల రావు మాట్లాడుతూ గౌరవ సుప్రీమ్ కోర్ట్ ఆదేశాలను, పోలీస్ వారి బాధ్యతలను, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గన్నైషన్స్ సభ్యులకు గల హక్కులను విశదీకరించారు. అలాగే లోక్ అదాలత్‌లో కక్షిదారులు సత్వర న్యాయం పొందుతారని లోక్ అదాలత్‌ని కక్షిదారుల ఒదరు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియ చేసారు కమ్యూనిటీ చేసిడ్ ఆర్గనైజేషన్స్ మెంబెర్స్ కి ప్యానెల్ లాయర్ కట్ట కాళిదాసు గారు న్యాయ పరమైన సలహాలు, పలు చట్టాల గురించి వివరించారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి ఇంచార్జి జిల్లా న్యాయ సేవాధికార ర సంస్థ కార్యదర్శి ఏ అనిత మాట్లాడుతూ న్యాయ సేవాధికార చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ జిల్లా జడ్జి, చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు సి హెచ్. రాజగోపాల రావు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి , ఇంచార్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ అనిత, పలువురు ప్యానెల్ లాయర్లు పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు, మధుసూదన రావు డి.పి.యం, గుంటూరు జిల్లా , సత్యనారాయణ, పరి నాయుడు, జి నవీన్ కుమార్ మొదలైన స్వాతి మహిళా సంఘ్ సభ్యులు, లా స్టుడెంట్స్ పాల్గొన్నారు.

# వైద్య రంగానికి పెద్ద పీట వేస్తున్న సీఎం : కావటి మనోహర్ నాయుడు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విద్య వైద్య రంగాలలో ఆంధ్రప్రదేశ్ ని రోల్ మోడల్ గా ముఖ్యమంత్రి అభివృద్ధి చేస్తున్నారని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, యం.యల్.ఏ మద్దాలి గిరిధర్ లు అన్నారు. శనివారం సంపత్ నగర్, బృందావన్ గార్డెన్స్ లలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మేయర్ యం.యల్.ఏ పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాడు నేడు ద్వారా ఎవరు ఊహించని విధంగా రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ముఖ్యమంత్రి తీర్చిదిద్దారన్నారు. అభివృద్ధి అంటే ప్రభుత్వ పథకా లు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువ చేయటమని ఆచరణలో రాష్ట్రంలో వార్డు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా చూపిందన్నారు. ప్రధానంగా వైద్య రంగంలో ఖాళీ పోస్టుల భర్తీ, మెడికల్ కాలేజీలు, అర్బన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ల నూతన స్థాపన, ఆరోగ్య శ్రీ పరిధిలోకి వ్యాధుల సంఖ్య పెంపుద్వార వైద్య రంగంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటివద్దకే సూపర్ స్పెషాలిటి వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చిన ఘనత దేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికే సాధ్యమై నదన్నారు. గుంటూరు నగరంలో కూడా వార్డు సచివాలయాల వారీగా వాలంటీర్లు, ఏ.యాన్. యంలు ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయడంతో పాటు వారి పరిధిలో క్యాంపు ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందని తెలియచేస్తున్నా రు. నగర ప్రజలు కూడా హెల్త్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదరు కార్యక్రమంలో కార్పొరే టర్ నిమ్మల వెంకట రమణ, వై.సి.పి నాయకులు సాదు రాజేష్,బోగిసం ప్రసాద్, కంతేటి శ్యాం శేఖర్, ఖాజా మొహిద్దీన్,డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, ఈ.ఈ. సుందర రామి రెడ్డి, మెడికల్ ఆఫీసర్స్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయంపై డ్రోన్ల ఎగురవేతపై పోలీసుల విచారణ

## పవన్ కళ్యాణ్ భద్రత నేపథ్యంలో పోలీసులకు ఫిర్యాదు చేసిన నాయకులు



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి రాష్ట్ర జనసేన కార్యాలయం పై గుర్తు తెలియని వ్యక్తులు డ్రోన్ కెమోరాలు ఎగురవేయటంపై మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం రాత్రి జనసేన నియోజకవర్గ ఇన్ చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు లీగల్ టీంతో కలసి ఫిర్యాదు చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భద్రత నేపథ్యంలో పార్టీ నేతలు ఈ ఘటనను తీవ్రంగా పరిగణిం చారు. శనివారం సాయంత్రం పార్టీ నేతల ఫిర్యాదు మేరకు విచారణలో భాగంగా మంగళగిరి పట్టణ ఎస్ఐ మహేంద్ర జనసేన కార్యాలయంను పరిశీలించారు. కార్యాలయ సిబ్బంది, సెక్యూరిటీ గార్డుల నుండి సమాచారం సేకరించారు. డ్రోన్ ఎటువైపు నుండి వచ్చింది, ఎంత సేపు ఎగిరింది అనే విషయాలను తెలుసుకున్నారు. చిల్లపల్లి శ్రీనివాసరావు పట్టణ ఎస్ ఐకు పవన్ కళ్యాణ్ భద్రత అంశంలో భాగంగా డ్రోన్ ఎగురవేసిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై పట్టణ ఎస్ఐ మహేంద్రను వివరణ కోరగా జనసేన పార్టీ కార్యాలయం, మరియు పరిసరాలను పరిశీలిం చామని డ్రోన్ ఏ మార్గంలో పయాణించిందో గుర్తించేందుకు, ఎవరు ఎగురవేశారు అనేదానిపై చుట్టు ప్రక్కల సిసి కెమెరాలను పరిశీలించాల్సి ఉందన్నారు.

# విజ్ఞాన్స్‌లో ఘనంగా దాండియా ఉత్సవాలు




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో దసరా పండుగను పురస్కరించు కుని విద్యార్థులు దాండియా, బతుకమ్మ సంబరా లను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి అంటే కేవలం తొమ్మిది రోజులు చేసుకునే ఉత్సవం కాదని... స్త్రీ తత్వం తాలూకు మూడు పరిమాణా లైన దుర్గ, లక్ష్మి, సరస్వతిగా కొలిచే ఉత్సవమ న్నారు. అమ్మవారిని పూజిస్తే సిరి సంపదలు సిద్ధించడంతో పాటు సుఖసంతోషాలు కలుగుతా యని చెప్పారు. అమ్మవారిలోని ధైర్యసాహసాలను మహిళాలోకం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నలుగురిలో కలవలేక పోతున్నామ కునే విద్యార్థులకు నవరాత్రుల్లో చేసే దాండియా నృత్యాలు కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయన్నారు. స్నేహితులు, బంధువులతో కలిసి నృత్యం చేయడం, సంతోషంగా గడపడం వంటివన్నీ మీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని విద్యార్థులకు తెలియజేసారు. మీరు ఎంచుకున్న నృత్యం ఏ రూపంలో ఉన్నా... అందరితో కలిసి ఆడుతూ, పాడుతూ ఉంటే మీలోనూ బృందస్ఫూర్తి పెరుగు తుందన్నారు. ఈ విధంగా నృత్యాలు చేయడం వల్ల శరీరం మొత్తానికి వ్యాయామం తో పాటు, గుండెకు రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుందన్నా రు. విద్యార్థులందరూ సంస్కృతి, సంప్ర దాయాలను ఇదే విధంగా కొనసాగించాలన్నారు. ఆడపిల్లలు సల్లంగ బతకాలని కోరుతూ బతుకమ్మ పండుగకు ఆడపడుచులు ఊపిరిపోశారని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యా ర్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

# వైభవంగా కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దసరా మహోత్సవాలు



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: ఆర్.అగ్రహారంలో వేం చేసి ఉన్న శ్రీ కన్యకా పరమే శ్వరి దేవస్థా నములో 102వ దసరా నవరాత్రి ఉత్స వాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. 7వారోజు శనివారం అమ్మ వారు శ్రీ కాళికాదేవి అలంకారంతో భక్తులకు దర్శన మిచ్చారు. ఉద యం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిం చారు. చండీ హోమ కార్యక్ర మంలో దేవరసెట్టి రామకృష్ణ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు టిఎల్వి వీరాంజనేయులు, నేరెళ్ల వెంకట హరి ప్రసాద్ రావు తెలిపారు.గుడిపాటి భాస్కర్, మద్దాళి సుధాకర్, దోరడ్ల కృష్ణమూర్తి,మంగులూరి హరిబాబు తదితర సభ్యులు భక్తులకు సేవలందించారు.

# శివాలయంలో ప్రసాదాలు పంపిణీ



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పరిష్కరించుకొని శనివారం రాత్రి స్థానిక భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ నేరేళ్ల లక్ష్మీ రాధిక హాజరై ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు కొల్లి ముసలారెడ్డి, రేఖా వకుళా దేవి, కొల్లి వెంకట బాబురావు, అద్దంకి వెంకటేశ్వరరావు, ట్రస్ట్ ప్రతినిధులు జుట్రూ ఏడుకొండలు, కర్నాటి శివ సత్యనారాయణ, రెడ్డి రాఘవ, మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్ప్రవర్తనతో మంచిగా మెలగండి : రాజశేఖర్

తెనాలి, మేజర్ న్యూస్ : తెనాలి సబ్ జైలులో అన్న ఖైదీలమంచి ప్రవర్తనతో మసలాలని జూనియర్ సివిల్ జడ్జి పి. రాజశేఖర్ అన్నారు . శనివారం కొత్తపేటలోని సబ్ జైలును సందర్శించి ఖైదీలకు అందుతున్న వసతులు, వారి ఆరోగ్యం గురించి ఆరాతీసి తమ సంతృప్తిని వ్యక్త పరచారు. ఈ సందర్భంగా ఎవరికైన న్యాయవాది కావాలంటే న్యాయంకోసం మండల్ లీగల్ సర్వీసెస్ నుండి ఉచిత న్యాయ సాయం అందింస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాది అప్పల కిశోర్ , మండల లీగల్ సర్వీస్ నుండి మెహబూబ్ సరళ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోరంట్ల ఆలయంలో పూజలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు గోరంట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. బతుకమ్మ తో ఆలయ ప్రదక్షిణలు జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఆలయం కమిటీ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.